కాంగ్రెస్ మాటలు నమ్మితే మళ్లీ మోసపోతరు

ముత్తారం : ఓడేడ్‌లో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

పెద్దపల్లి రూరల్ : ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

- జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్
- బీఆర్ఎస్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం

ధర్మారం : నర్సింగాపూర్‌లో ప్రచారం చేస్తున్న కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని

కాల్వశ్రీరాంపూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముత్తారం, మే6 : పార్లమెంట్ ఎన్ని కల సంద ర్భంగా ఓట్ల కోసం వచ్చే నాయకులు చెప్పే మాటలు నమ్మితే మళ్లీ మోస పోతారని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మండలంలోని ఓడేడు లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లా డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను విస్మరించింద న్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు సంబంధిం చిన వీడియోలను ప్రజలకు చూపించారు. కార్యక్ర మంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు నూనె కుమార్, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి , ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, వైస్ ఎంపీపీ రవీందర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు నరెడ్ల రమేశ్, నాయకులు పూదరి మహేందర్, దాసరి రవి, మద్దెల దివాకర్, నాగుల గణేశ్, ఎర్రవెల్లి పాపారావు, నాయకులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, మే 6: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి రాఘవాపూర్, సబ్బితం, అందుగుపల్లిలో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి, కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను కోరారు. అనంతరం వారందరికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష పెద్దకల్వల చెరువులో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల ర్టీ అధ్యక్షుడు మర్కులక్ష్మణ్, వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, ఎంపీటీసీ పందిల్ల లక్ష్మన్, బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కొయ్యెడ సతీ ష్‌గౌడ్, ఉద్యమ నాయకుడు సలేంద్ర కొమురయ్య యాదవ్, నాయకులు సలేం ద్ర రాములుయాదవ్, చుంచు సద య్య, అర్కుటి రామస్వామి యాదవ్, ఆవుల రాజకిషన్ యాదవ్, అంతగిరి కొమురయ్య, మహేందర్, నర్సింగం, దామ సద య్య, తాడిచెట్టి శ్రీకాంత్, శంకర్, రహీం, సురేశ్, చంద్రమౌళి, సందీప్, హరిశంకర్, ఒడ్నాల శంకర్,బొడ్డు చంద్రయ్య, జనగామ సదయ్య, సుధాకర్, రాజేశం, అంజిబాబు, పుల్లూరి రాజేశ్, అంజ య్య, మల్లయ్య, మణిదీప్, బొడ్డుపల్లి రాజేశం,తిరుపతి, నర్ర అంజయ్య యాదవ్, పెగడ శ్రీనివాస్ యాద వ్, డిష్ శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

ఆకెనపల్లిలో చందర్ ప్రచారం

అంతర్గాం, మే 6: బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మండలంలోని ఆకెనపల్లిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలను కలిసి కారుగుర్తుకు ఓటేయాలని అభ్యర్థిం చారు. జడ్పీటీసీ ఆముల నారాయణ, మాజీ సర్పం చ్ మేరుగు పోశం, నాయకులు కోల సంతోష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, చింటు, ఫరీద్ ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్ మండలంలో..

కాల్వశ్రీరాంపూర్, మే6: పెద్దంపేట, పందిల్ల, లక్ష్మీపురంలో ఎంపీపీ నూనేటి సంపత్, బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆ ర్ఎస్ హయాంలో అమలు చేసిన పథకాలను వివరించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు నిదాన పురం దేవయ్య, శిలారపు మల్లయ్య, నూనేటి కుమార్ , బోయిని సదానందం, బండ రవీందర్ రెడ్డి, ఓదెల రవి, ధర్మల రవి, పైడయ్య, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కొప్పులను ఆశీర్వదించండి

జూలపల్లి, ఏప్రిల్ 6 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ విజ్ఞప్తి చేశారు. నాగులపల్లిలో ఈజీ ఎస్ పని ప్రదేశంలో కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇక్కడ ఏఎంసీ మాజీ చైర్మన్ కంది చొక్కారెడ్డి, నాయకులు లక్కాకుల శ్రీని వాస్, మల్లారపు అంజయ్య, గొంటి శ్రీనివాస్, లక్కాకుల నర్సింగం, గండు సత్యనారాయణ, మాదాసు వినయ్, అమిరిశెట్టి రాజేశం, కనకయ్య, ప్రవీణ్, మహేశ్ పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్,మే 6: కాట్నపల్లి, గొల్లపల్లి, సాంబయ్యపల్లిలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు ఉపాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గర్రెపల్లి విండో చైర్మన్ జూపల్లి సందీప్‌రావు, ఎంపీటీసీ గట్టు శ్రీనివాస్, నాయకులు ఆసరి రాజ్‌కుమార్, లంక దాసరి రవీందర్, తాళ్లపల్లి మనోజ్‌గౌడ్, మొల్గూరి అంజయ్యగౌడ్, రాజమల్లయ్య ఉన్నారు.

బీఆర్ఎస్‌ను ఆదరించండి

ధర్మారం,మే6: కటికెనపల్లి,చామనపల్లి, మల్లా పూర్,పత్తిపాక,దొంగతుర్తి, నర్సింగాపూర్‌లో కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయ కులు ప్రచారం చేశారు. నర్సింగాపూర్ గ్రామంలో ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కూతురు నందిని ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వేర్వేరుగా నిర్వ హించిన కార్యక్రమాల్లో ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చి రెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య, నాయకులు కూరపాటి శ్రీనివాస్, కారుపాకల రాజయ్య,గుజ్జేటి కనకలక్ష్మి, ఆవుల లత, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, ఆవుల సత్యం,కారుపాకల వెంకటేశం, పాక వెంక టేశం,బొడ్డు రాములు, దేవి రమణ, ఐత వెంకట స్వామి, దేవి నళినీకాంత్, బద్దం వెంకట్ రెడ్డి, బొజ్జ మహిపాల్, గొడుగు మల్లయ్య, చల్ల కొమురయ్య, బాలసాని తిరుపతి,పిట్టల సత్యం, బండి శ్రీకాంత్,ఈర్ల మల్లేశ్,భూపెల్లి పరశురాములు, రంగు నరేశ్ పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం..

మంథని/మంథని రూరల్, మే 6: బీఆర్ఎస్ నాయకులు మంథని పట్టణంతో పాటు మండలం లోని పలు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహి స్తున్నారు. ఇంటింటికీ వెళ్తూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత ప్రజలు పడుతున్న ఇబ్బం దులను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.

కొప్పులను గెలిపించుకుంటాం

గోదావరిఖని, మే 6: బొగ్గు గని కార్మికుడిగా పని చేసి, వారి కష్ట సుఖాలు తెలిసిన కొప్పుల ఈశ్వర్‌ను గెలిపిస్తామని సింగరేణి ఆర్జీ-1 ఏరి యా వర్క్‌షాపు కార్మికులు ప్రతిజ్ఞ చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని టీబీజీకేఎస్ నాయకులు ప్రచారం చేయగా, కార్మికులు బ్రహ్మరథం పట్టా రు. కార్మికులకు ఆదాయపు పన్ను రద్దు కావాల న్నా, 240 గజాల ఇంటి స్థలం రావాలన్నా బీఆ ర్ఎస్ గెలవాలని కోరారు. కార్యక్రమంలో నూనె కొమురయ్య, మాదాసి రామ్మూర్తి, పర్లపల్లి రవి, వెంకటేశ్, వడ్డెపల్లి శంకర్, తోడేటి శంకర్, చెల్కల పల్లి శ్రీనివాస్, జనగామ మల్లేశ్, అంజయ్య, వెంకటస్వామి, కిరణ్ తదితరులున్నారు.

ఈవీఎంల కమిషనింగ్ పూర్తి చేయాలి

- పార్లమెంట్ ఎన్నికల ఆర్వో ముజామ్మిల్ ఖాన్

ఈవీఎం కమిషనింగ్‌ను పరిశీలిస్తున్న ముజామ్మిల్ ఖాన్

జ్యోతినగర్, మే 6: ఈ నెల 13న నిర్వహించనున్న పార్ల మెంట్ ఎన్నికల కోసం చేపడుతున్న ఈవీఎం యంత్రాల కమిష నింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అన్నారు. ఎన్టీపీసీ టీటీఎస్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను స్థానిక సంస్థల ఆదనపు కలె క్టర్ జే అరుణశ్రీతో కలిసి పరిశీలించారు. పెద్దపల్లి పార్లమెంట్ నియెకవర్గ పరిధిలో అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజే షన్ ప్రక్రియ పూర్తి చేసి ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను ప్రారం భించామన్నారు.రామగుండం నియోజకవర్గ పరిధిలో 260 పోలింగ్ కేంద్రాలకు 1,001 బ్యాలెట్, 371 కంట్రోల్ యూనిట్లు, 377వీవీప్యాట్‌లు కమిషనింగ్ చేయాలన్నారు. అనంతరం కలె క్టర్ రామగుండం నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఇక్కడ రామగుండం తాహశీల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు ఉన్నారు.

ఎస్సెస్సీ టాపర్లకు సన్మానం

పెద్దపల్లి, మే6: ఇటీవల విడుదలైన ఎస్సెస్సీ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సోమవారం సన్మానించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మంది రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. పదో తరగతి ఫలితాలు మొదటి మెట్టు మాత్రమేనని, ఇదే విధంగా భవిష్యత్‌లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. పదో తరగతి ఫలితాల్లో పెద్దపల్లి జిల్లా అద్భుతమైన ఫలితాలను సాధిం చిందనారు. జిల్లాలో 7,716 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 7,432 మంది విద్యార్థులు (96.32శాతం) ఉత్తీ ర్ణత సాధించారని వెల్లడించారు. 10/10జీపీఏ సాధించిన ఆరురుగు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు ఉత్తమ ఫలి తాల సాధన కోసం కృషి చేసినన హెచ్ఎంలు, ఉపాధ్యాయులను సన్మానించారు. జాతీయ స్థాయిలో నిర్వహించనున్న ప్రేరణ కార్యక్రమానికి ఎంపికైన అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థి మొహమ్మద్ అలీ రిషన్, ఓదెల తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని పరిశే అభిజ్ఞను సత్కరించారు. కార్యక్రమంలో డీఈవో డీ మాధవి, పాఠశాల అకాడమిక్ అధికారి పీఎం షేక్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మేరాజ్ మహమూద్ పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయాలి

ఓటు వేసిన పోలీసులు

పెద్దపల్లి టౌన్, మే 6: పెద్దపల్లి సబ్-డివిజన్‌లోని పోలీసులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఏసీపీ జీ కృష్ణ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే పోలీసులు సిబ్బంది బాధ్యతగా పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వేయాలని కోరారు. ఇక్కడ పెద్దపల్లి, సుల్తానాబాద్ సీఐలు రాపర్తి కృష్ణ, సుబ్బారెడ్డి, ఎస్ఐలు లక్ష్మణరావు, మల్లేశ్, ఓంకార్‌యాదవ్, శ్రీధర్, సత్యనారాయణలు పాల్గొన్నారు.

రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

పెద్దపల్లిరూరల్, మే 6: అప్పన్నపేటలో సింగిల్ విండో ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అద నపు కలెక్టర్ జీ శ్యాంప్రసాద్‌లాల్ సోమవారం సందర్శించారు. ధాన్యంలో తేమశాతం విషయంలో రైతులు నాణ్యతా ప్రమా ణాలు పాటించాలన్నారు. అధికారులు, సిబ్బంది కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, సీఈవో గడ్డి తిరుపతి ఉన్నారు.

జ్యోతినగర్(రామగుండం), మే 6: రామగుండం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్‌ప్రసాద్ లాల్ తనిఖీ చేశారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఇక్కడ సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, అధికారులు ఉన్నారు.

ప్రశాంతంగా ఈసెట్ ప్రవేశ పరీక్ష

రామగిరి, మే 6: మంథని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశా లలో సోమవారం ఈసెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం లోనికి అనుమతించారు. పరీక్షకు 150 మంది విద్యార్థులకు గానూ ఇద్దరు గైర్హాజరయ్యారని ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. రామగిరి పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.

ఆరెంజ్ జోన్‌లో రామగుండం

జ్యోతినగర్(రామగుండం), మే 6: గత ఏడాది కంటే గరిష్ట ఉష్ణోగ్రతలు వేసవి ఆరంభం నుంచి ఎండలు మొదలు కాగా మే నెలలో ఎండలు దంచి కొడుతున్నాయి. వారం క్రితం వాతావ రణ శాఖ ప్రకటించిన అధిక ఉష్ణోగ్రతల నమోదులో రామగుం డంకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. పదిరోజులుగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉష్ణోగ్రతలు 43-44.4 డిగ్రీల గరిష్ట సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉష్ణోగ్రతలు గరిష్టంగా ఉంటున్నాయి.

ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి

అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున నీరు, పండ్ల రసాలు, కొబ్బరినీరు, మజ్జిగ లాంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని గోదావరిఖని ప్రభుత్వ ఏరియా దవాఖాన సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. బయటకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మద్యం తాగవద్దు. మాంసహారం తగ్గించాలి. ఎండతీవ్రత ఉన్నందున పిల్లలు, గర్భిణులు, వృద్ధులు మరింత శ్రద్ధ తీసుకోవాలన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు

మంథని రూరల్, మే 6: వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశలత అన్నారు. మండలంలోని గుంజపడుగు గ్రామ పంచాయతీని తనిఖీ చేశారు. ఆమె వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

అలరించిన హాస్యవల్లరి...

కోల్‌సిటీ, మే 6: ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించు కొని స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో గోదావరిఖని మార్కం డేయ కాలనీలో ఆదివారం రాత్రి నిర్వహించిన 'హాస్యవల్లరి' ఎంతగానో అలరించింది. పలువురు హాస్యప్రియులు హాజరై నవ్వులు కురిపించారు. నిత్య జీవితంలో హాస్యం ప్రాధాన్యతను వివరించారు. రెండు గంటలకు పైగా క్లబ్ సభ్యులు ప్రదర్శించిన హాస్య సన్నివేశాలు కడుపుబ్బా నవ్వించాయి. క్లబ్ అధ్యక్షుడు మేజిక్ రాజా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తానిపర్తి గోపాల్‌రావు, దయానంద్ గాంధీ, అమరేందర్, ఉపేందర్, చంద్ర పాల్, గట్టయ్య, మూల శంకర్, దేవి లక్ష్మీనర్సయ్య, రాజు, లెనిన్, మేజిక్ హరి, వేణు, అంజిబాబు, చంద్రశేఖర్, పోశం, సత్యనారా యణ తదితరులున్నారు.

మీర్జంపేట వాసికి డాక్టరేట్

కాల్వశ్రీరాంపూర్, మే6: మీర్జంపేటకు చెందిన ఉయ్యాల బాల కృష్ణ డాక్టరేట్ అందుకున్నారు. బాలకృష్ణ హైదరాబాద్ ఇబ్రహీం పట్నంలోని గురునానక్ విద్యాసంస్థల ఫార్మసీ విభాగంలో అసో షియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. పరిశోధక విద్యార్థిగా పైటో కెమికల్స్ పైన పరిశోధన, ఎంపిక చేసిన ఔషధ మొక్కల నుంచి మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు శక్తి నిర్ధారణ అనే అంశంపైన చేసిన పరిశోధనకు గాను అన్నామలై యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసినట్లు తెలిపారు. కళాశాల వైస్ చైర్మన్ సర్దా ర్‌గగన్‌దీప్ సింగ్ కోహ్లీ, ఎండీ హెచ్ ఎస్ ఫైనీ, ప్రొఫెసర్ అనిల్ డి సహస్ర బుద్ధి, డైరెక్టర్ వెంకట్రావు, జేడీ పీ పార్థసారథి, ప్రిన్సి పాల్ షేక్ హసన్ రసద్ బాలకృష్ణను అభినందించారు.

బుక్‌లెట్ విడుదల

జ్యోతినగర్, మే 6: బీజేపీ బందీఖానా నుంచి దేశాన్ని విముక్తి చేద్దాం అనే బుక్‌లెట్‌ను సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు సోమవారం విడుదల చేశారు. ఈ మేరకు రెండో డివిజన్ భగత్‌నగర్‌కాలనీలో జరిగిన సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ జనరల్ బాడీ సమావేశం నిర్వ హించారు. ఇక్కడ నాయకులు ఎం రామాచారి, గీట్ల లక్ష్మా రెడ్డి, జీ రమణ, సంపత్, సతీశ్, తిరుపతి, భాగ్య, గీత, సాంబయ్య, నరసింహాచారి, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

కాల్వశ్రీరాంపూర్, మే6: కాల్వశ్రీరాంపూర్ కు చెందిన గడ్డం భూమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు రూ.10 వేలు పంపించారు. కాంగ్రెస్ నాయకులు సోమవారం అందజేశారు. ఆవునూరి ప్రవీణ్ క్యాన్సర్ తో బాధపడుతుండగా అతనికి రూ.10వేలు, ఎనగంటి నవీన్ రోడ్డు ప్రమాదంలో గాయ పడగా వైద్యఖర్చుల కోసం రూ.10వేలు ఎమ్మెల్యే పంపించారు. మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్,నాయకులు గాజనవేన సదయ్య, ఎస్ శివరామకృష్ణ, పులి ఇంద్రకరణ్‌రెడ్డి, సబ్బని రాజ మల్లు, మాదాసి సతీశ్, రహీం, లక్ష్మణ్, సురేశ్, గోవర్ధన్ తదిత రులు ఉన్నారు.

స్వర్ణకార సంఘం ప్రమాణ స్వీకారం

కోల్‌సిటీ, మే 6: స్వర్ణకార సహకార సంఘం రామగుండం కార్పొరేషన్ ఏరియా కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని స్థానిక మార్కండేయ కాలనీలోని ఫంక్షన్ హాలులో సోమవారం నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించి అభినందించారు. అధ్యక్షుడిగా కొండపర్తి నరహరి, ప్రధాన కార్యదర్శిగా కట్ట నగేశ్, గౌరవ అధ్యక్షుడిగా సామ సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు రంగు శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బాల రాజ్‌కుమార్, పెద్దెల్లి ప్రకాశ్, సంఘం నాయకులు శ్రీరామోజు సత్యనారాయణ, లక్ష్మీనర్సయ్య, గుగ్గిల రవీందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రచార ఖర్చు వివరాలు పక్కాగా నమోదు చేయాలి

పెద్దపల్లి, మే6: లోక్ సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం వినియో గించే ప్రతి ఖర్చు వివరాలను అభ్యర్థులు తమకు అందించిన రిజిస్ట ర్లలో పక్కాగా నమోదు చేయాలని పెద్దపల్లి ఎన్నికల వ్యయ పరిశీ లకుడు సమీర్ నైరంతర్యా సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఎన్నికల ఖర్చుల నమోదు అంశంపై అభ్యర్థులతో రెండవ దశ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ప్రచార సమయంలో 3 సార్లు అభ్యర్థులతో ఎన్నికల ఖర్చులపై రివ్యూ నిర్వహించడం జరు గుతుందని, తదుపరి సమావేశం ఈనెల 11 నిర్వహిస్తామని తెలి పారు. పోటీలో ఉన్న 42 మంది అభ్యర్థులలో సోమవారం 36 మంది హాజరయ్యారని, సమావేశానికి హాజరు కాని అభ్యర్థులకు నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సహ కార అధికారి శ్రీమాల, అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మాదిగలను చట్టసభల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్న కాంగ్రెస్

పెద్దపల్లి టౌన్, మే 6: తెలంగాణలోని మాదిగలు చట్టసభల్లోకి వెళ్లకుండా ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్య మంతి రేవంత్‌రెడ్డి అడ్డుకుంటున్నారని తెలంగాణ అంబేద్కర్ యువ జన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముల్కల గంగారాం ఆరోపించారు. జిల్లా కేంద్రంలో మాదిగ సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ పార్టీ మాదిగల పట్ల అవలంబిస్తున్న వైఖరిపై చర్చించారు. రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న మాదిగలకు రెండు పార్లమెంట్ టికెట్లు ఇవ్వాల్సి ఉండగా విస్మరించారన్నారు. రిజర్వ్‌డ్ స్థానాల్లో ఒక్క సీటు కూడా మాదిగలకు ఇవ్వకుండా సీఎం రేవంత్‌రెడ్డి తమను అవమానించారన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్య మంత్రి హోదాలో అంబేద్కర్ జయంతి రోజు 124 అడుగుల అంబే ద్కర్ విగ్రహానికి కనీసం పూలమాల వేయడానికి రాకపోగా, గేట్లకు తాళం వేసినందుకు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తాన్నారా అని ప్రశ్నిం చారు. ఇక్కడ రాష్ట్ర నాయకులు కవ్వంపల్లి హనుమాండ్లు, ఆవునూరి శ్రీకాంత్, బొంకూరి మధుసూదన్, మెరుగు ప్రకాశ్, పెరుక భాను, కాంపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై దృష్టి సారించాలి

కాల్వశ్రీరాంపూర్, మే6: వేసవిలో తాగు నీటి సమస్య లేకుండా చూడాలని ఎంపీపీ నూనేటి సంపత్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల పనితీరుపై చర్చిం చారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉపాధి పనులకు వెళ్లే కూలీలు ఉదయాన్నే పనులు ముగించుకొని ఇంటికి చేరుకోవాలని సూచించారు. గ్రామాల్లో విషజ్వరాలు ప్రబలుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ మహేందర్ అన్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో ధాన్యం తూకం వేస్తున్నాని ఏపీఎం కనుకయ్య వివరించారు. గత సీజన్ కు సంబంధించి కొనుగోలు కేంద్రాలకు ఎంత కమీషన్ వచ్చింది, వాటి వివరాలను చెప్పాలని ఏపీఎంను ఎంపీపీ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పగలు కరెంట్ కోతలు ఎక్కువయ్యాయని, కోతల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీటీసీ గూడెపు జనార్దన్‌రెడ్డి ఆరోపించారు. ఈ విషయమై ట్రాన్స్‌కో ఏఈ మాట్లాడుతూ కరెంట్ కోతలు లేకుండా చర్యలు తీసుకుంటామని, తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి అందుబాటులో ఉండాలని ఎంపీపీ కోరారు. ఎంపీడీవో రామ్మోహనాచారి, ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

రూ. 200 కోసం గొడవ

ముత్తారం, మే 6: రూ. 200 కోసం గొడవపడి బీరు సీసాలతో గాయపర్చుకున్న సంఘటన మండల కేంద్రంలోని ఓ వైన్ షాపులో సోమవారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మారం మల్లారెడ్డి, పింగిలి ప్రభాకర్ రెడ్డి మద్యం తాగుతుండగా రూప. 200 కోసం గొడవపడ్డారు. గొడవ తీవ్రతరమై బీరు సీసాలు పగలగొట్టుకుని ఒకరిపై ఒకరు దాడి చేసు కున్నారు. కేశనపల్లి గ్రామానికి చెందిన ఎండీ షరీఫ్ వారిని ఆపే ప్రయత్నం చేయగా పగిలిన సీసా షరీఫ్ మెడలో గుచ్చుకుంది తీవ్ర రక్తస్రావంతో ఉన్న అతనిని చూసి స్థానికులు 108కు ఫోన్ చేసి పెద్దపల్లికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స చేసిన అనంతరం ఉన్నత వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించి నట్టు సమాచారం బాధితుని పరిస్థితి తీ